తెనాలి

•తెనాలి •పొన్నూరు

కమిషనర్ ఛాంబర్ వద్ద గోడపై అలంకరించిన కుండీలు

వ్యర్థాలకు సుందర రూపం

తెనాలి (కొత్తపేట), న్యూస్‌టుడే: సర్వ వార్డు సచివాలయాల ఉద్యోగులు వ్యర్థాలతో రకరకాల ఆకృతిలో అందంగా కుండీలు తయారు చేశారు. వీటిలో వివిధ రకాల ఔషధ మొక్కలు నాటి మున్సిపల్ కమిషనర్ ఛాంబర్ వద్ద గోడపై అలంకరించారు. ఇవి చూడముచ్చటగా ఉండి కను విందు చేస్తున్నాయి.

ఆలయ ప్రతిష్ఠ ఉత్సవాలు ప్రారంభం

చేబ్రోలు: చేబ్రోలులోని వాటర్ ట్యాంక్ వద్ద ఉన్న నిత్యానంద ఆశ్రమంలో నూతనంగా నిర్మించిన ఆలయంలో వాసవీ కన్యకా పరమేశ్వరి, జ్ఞాన సరస్వతి, ఆదిశంకరాచార్యుల విగ్రహాలను ఈనెల 3న ప్రతిష్ఠ చేయనున్నారు. దీనిలో భాగంగా శుక్రవారం నుంచి మూడు రోజులపాటు ప్రత్యేక పూజలు, హోమాలు చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఆలయం నుంచి ప్రధాన రహదారి వరకు విద్యుత్తు దీపాలు అలంకరించారు.

తెనాలి మార్కెట్ యార్డులో..

నిమ్మకాయల ధరలు రూ.. (క్వింటా)

అత్యధికం: 9.000
అత్యల్పం: 5,500
సగటు: 6,800

– న్యూస్‌టుడే, తెనాలి టౌన్

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

తెనాలి : 80085 73125 పొన్నూరు : 80085 73144

? తెనాలి పట్టణ నెహ్రూ రోడ్డు కూడలిలోని వాణిజ్య సముదాయం నుంచి ఉదయంపూట దాదాపు రెండు గంటల పాటు నీటి కుళాయిని వదిలేస్తున్నారు. మంచి నీరు వృథాగా పోతుంది. **- నారాయణమూర్తి, తెనాలి** ✔ సత్వరం పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటాం. నీటి వృథా అరికడతాం

? ఇస్లాంపేట రామమందిరం రోడ్డులో మురుగు కాల్వ పారక దోమలు, దుర్వాసనతో ఇబ్బంది పడుతున్నాం. **- రాజశేఖర్, ఇస్లాంపేట** ✔ పూడికలు తొలగించి దోమల నివారణ చర్యలు తీసుకుంటాం. **- పై ప్రశ్నలకు మున్సిపల్ కమిషనర్ రామఅప్పలనాయుడు సమాధానాలు ఇచ్చారు.**

స్పందన: ✦ తెనాలి పట్టణ ఐతానగర్ దాంగే వారి వీధిలో పగలు కూడా వీధి దీపాలు వెలుగుతున్నాయన్న ఫిర్యాదుతో సిబ్బంది సాంకేతిక సమస్యను సరి చేశారు. విద్యుత్తు వృథాను అరికట్టారు.**- న్యూస్‌టుడే, తెనాలి టౌన్**

✦ చేబ్రోలులోని వాటర్ ట్యాంకు వీధిలో పరిసరాలు అపరిశుభ్రంగా ఉన్నాయని పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు దృష్టికి తీసుకువెళ్లడంతో శుభ్రం చేయించి సమస్యను పరిష్కరించారు.

✦ స్థానిక కొత్తపేటలో వీధి దీపాలు వెలగడం లేదు. ఈ సమస్యను పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు దృష్టికి తీసుకువెళ్లగా వీధి దీపాలకు మరమ్మతులు చేయించారు.**- న్యూస్‌టుడే, చేబ్రోలు**

పట్టుదలతో చదివి.. ఉత్తమ ఫలితాలు సాధించి..

● తల్లిదండ్రులు ● ఊరు ● మార్కులు ● లక్ష్యం ● పాఠశాల

షేక్ సుమియా
● నాజియా(గృహిణి), సలీం (తాపీ మేస్త్రి) ● వేజండ్ల, చేబ్రోలు ● 584 ● ఉన్నత శ్రేణి ఉద్యోగం ● జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, వేజండ్ల

జె.జగన్
● రూఫ్సీరాణి(గృహిణి), భాస్కరరావు (లారీ డ్రైవర్) ● పెదకాకాని ● 585 ● ఇన్‌కమ్ ట్యాక్స్ అధికారి ● జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పెదకాకాని

పి.విష్ణుప్రియ
● లక్ష్మీతిరుపతమ్మ (గృహిణి), గోపీచంద్ ● శలపాడు, చేబ్రోలు ● 590 ● ఉన్నత ఉద్యోగం ● ప్రైవేటు పాఠశాల, గరువుపాలెం

చేబ్రోలు, పెదకాకాని, న్యూస్‌టుడే: పదో తరగతి పబ్లిక్ పరీక్షల ఫలితాల్లో బాల బాలికలు ప్రతిభ చాటారు. పరీక్షల ముందు పోటీపడి చదివి..ఫలితాల్లోనూ సత్తా చాటారు. ఇటు తల్లి దండ్రులకు, అటు పాఠశాలలకు గుర్తింపు తెచ్చిపెట్టారు. ఇదే పట్టుదలతో చదివి ముున్ముందు మరిన్ని విజయాలు సాధించి జీవితంలో స్థిరపడడమే లక్ష్యమని చెబుతున్నారు. గురువారం విడుదలైన పది పరీక్ష ఫలితాల్లో పలువురి గురించి తెలుసుకుందాం.

టి.హెప్సిబా
● శ్యామల (వ్యవసాయ కూలీ), ఇస్రాయేలు (లేరు) ● అత్తోట, కొల్లిపర ● 582 ● ట్రిపుల్‌ఐటీలో ఇంజినీరింగ్ చేయడం ● జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల, అత్తోట

ప్రభుత్వ బడిలో..ప్రతిభా సంపన్నులు

కొల్లిపర: కొల్లిపర మండలంలోని జిల్లా ఉన్నత పాఠశాల విద్యార్థులు గురువారం విడుదలైన పదో తరగతి ఫలితాల్లో సత్తా చాటారు. అత్యుత్తమ మార్కులు సాధించారు.

వై.యోగశ్రీ
● అశ్విని, శివనాగేశ్వరరావు (వ్యవసాయం) ● అత్తోట, కొల్లిపర ● 580 ● సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ ● జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల, అత్తోట

ఏఎన్‌యూలో స్వచ్ఛ భారత్

ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగిస్తున్న విద్యార్థులు

ఏఎన్‌యూ, న్యూస్‌టుడే: ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని పర్యాటక, ఆతిథ్య విభాగంలో గురువారం స్వచ్ఛ భారత్ కార్యక్రమం నిర్వహించారు. విభాగ ఆవరణలో ఉన్న పిచ్చిమొక్కలు, ప్లాస్టిక్ వ్యర్థాలను విద్యార్థులు, అధ్యాపకులు తొలగించారు. పరిసరాలను పరిశుభ్రం చేశారు. అనంతరం, జూనియర్ విద్యార్థులు తీసుకొచ్చిన మొక్కలను సీనియర్ విద్యార్థులు గార్డెన్‌లో నాటారు. పర్యావరణం, పరిశుభ్రతపై విద్యార్థులకు అవగాహన కలిగించేందుకే కార్యక్రమం నిర్వహించామని విభాగాధిపతి ఆచార్య పూర్ణచంద్రరావు తెలిపారు.

మున్నంగి.. వల్లభాపురం పాఠశాలలు అదుర్స్

వల్లభాపురం విద్యార్థినికి జ్ఞాపిక అందజేస్తున్న ప్రధానోపాధ్యాయులు

కొల్లిపర, న్యూస్‌టుడే: కొల్లిపర మండల పరిధిలో 264 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా 213 మంది ఉత్తీర్ణులయ్యారు. 81 శాతం ఉత్తీర్ణత సాధించారు. మున్నంగి, వల్లభాపురం పాఠశాలల విద్యార్థులు నూరుశాతం ఫలితాలు సాధించారు. అత్తోట విద్యార్థిని అనూష 589, మున్నంగి ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని యమునశ్రీ 585, అత్తోట విద్యార్థిని టి.హెప్సిబా 582 మార్కులు సాధించారు. పాఠశాలల వారీగా చూస్తే...మున్నంగి పాఠశాల విద్యార్థులు 44 మంది పరీక్షలు రాయగా శత శాతం ఉత్తీర్ణులయ్యారు. వల్లభాపురం పాఠశాల నుంచి 19 మంది విద్యార్థులు హాజరవగా..అందరూ ఉత్తీర్ణులయ్యారు. అత్తోట ఉన్నత పాఠశాలకు చెందిన 61 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా..57 మంది, తూములూరులో 78 మందికి 58, కొల్లిపరలో 51 మందికి 30, అన్నవరపులంక 11 మంది పరీక్షలు రాయగా అయిదుగురు ఉత్తీర్ణులయ్యారు. నూరుశాతం ఫలితాలు సాధించిన మున్నంగి, వల్లభాపురం పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులను మండల విద్యాశాఖాధికారి రూఫ్సీలత, గ్రామస్థులు అభినందించారు.

పది ఫలితాల్లో ప్రెసిడెన్సీలో 99 శాతం ఉత్తీర్ణత

పి.విజయ్ జి.దీవెన కె.భూలక్ష్మి

చేబ్రోలు, న్యూస్‌టుడే: గురువారం విడుదలైన పదో తరగతి పరీక్షా ఫలితాల్లో చేబ్రోలులోని ప్రెసిడెన్సీ ప్రైవేటు ఉన్నత పాఠశాల అద్భుత ఫలితాలు సాధించింది. 99 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని పాఠశాల డైరెక్టర్ బన్ బాబు తెలిపారు. పి.విజయ్ (588), జి.దీవెన (583), కే.భూలక్ష్మి (581) మార్కులు సాధించారన్నారు. 13మంది విద్యార్థులకు 550పైగా మార్కులు వచ్చాయని వెల్లడించారు. హిందీలో ఒకరు, గణితంలో నలుగురు, సోషల్ సబ్జెక్ట్‌లో ఒకరు వందకు 100 మార్కులు సాధించారని తెలిపారు. ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను ప్రిన్సిపాల్ ఆశాలత, ఇతర ఉపాధ్యాయులు అభినందించారు.

శిక్షణ పొందిన విద్యార్థులతో ఆచార్యులు

ముగిసిన ఉచిత శిక్షణ శిబిరం

ఏఎన్‌యూ, న్యూస్‌టుడే: న్యాయ కళాశాలలో ప్రవేశాల కోసం నిర్వహించే లాసెట్‌లో రాణించేందుకు ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని న్యాయ విభాగం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత శిక్షణ శిబిరం గురువారంతో ముగిసింది. గ్రామీణ విద్యార్థులూ న్యాయ విద్యలో రాణించాలనే సదుద్దేశంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని విభాగాధిపతి ఆచార్య విజయలక్ష్మి తెలిపారు. శిక్షణలో భాగంగా విద్యార్థులకు మాక్ టెస్టులు, నోట్స్ అందించామని తెలిపారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఆమె అభినందించారు. మే 4వ తేదీ జరగనున్న లాసెట్‌లో మంచి ర్యాంకులు సాధించాలన్నారు. అధ్యాపకులు వెంకటరమణ, రామకృష్ణ, శివరామ్, జ్యోతి పాల్గొన్నారు.

ఎంఏ, ఎమ్మెస్సీ మొదటి సెమిస్టర్ ఫలితాల విడుదల

ఏఎన్‌యూ, న్యూస్‌టుడే: ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో ఫిబ్రవరిలో నిర్వహించిన ఎంఏ, ఎమ్మెస్సీ మొదటి సెమిస్టర్ ఫలితాలను సీఈ ఆలపాటి శివప్రసాద్ గురువారం విడుదల చేశారు. గణితంలో 76 మంది పరీక్ష రాయగా 41 మంది, ఫుడ్‌సైన్స్ న్యూట్రిషన్ అండ్ డైట్‌లో 56 మందికి 50, ఫుడ్ ప్రాసెసింగ్ అండ్ క్వాలిటీ మేనేజ్‌మెంట్‌లో 18 మందికి 15, ఎంఏ అర్థశాస్త్రంలో 27 మందికి 24, ఉర్దూలో 17 మంది పరీక్ష రాయగా 15 మందితోపాటు హిందీలో పరీక్ష రాసిన ముగ్గురూ ఉత్తీర్ణులయ్యారు. జవాబు పత్రాల పునః మూల్యాంకన కోసం ఈనెల 11వ తేదీ లోపు ఒక్కో పేపర్‌కు రూ.1860 చెల్లించాలని సీఈ తెలిపారు.

నేటి నుంచి ఉచిత యోగా శిక్షణ

చేబ్రోలు, న్యూస్‌టుడే: చేబ్రోలులోని సూర్యదేవర సరసయ్య ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఉచిత యోగా శిక్షణ తరగతులు నిర్వహించనున్నారు. శుక్రవారం నుంచి నెల రోజుల పాటు విద్యార్థులకు ఈ తరగతులు జరగనున్నాయి. ఈ మేరకు యోగా గురువు సీతారామయ్య గురువారం ప్రకటన విడుదల చేశారు.

15 నుంచి ఉచిత సినీ నటనా శిబిరం

తెనాలి(కొత్తపేట), న్యూస్‌టుడే: ఈనెల 15వ తేదీ నుంచి మూడు రోజుల పాటు ఉచిత సినీ నటనా శిబిరాన్ని తెనాలిలో నిర్వహిస్తున్నట్లు మా ఏపీ వ్యవస్థాపకుడు దిలీప్‌రాజా తెలిపారు. గురువారం పట్టణంలోని మా ఏపీ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. ఆసక్తి కలిగిన వారు మా ఏపీ కార్యాలయంలో సంప్రదించాలని ఆయన సూచించారు.

సత్తా చాటిన ప్రభుత్వ పాఠశాలలు.. గురుకులాలు



590 మార్కులు సాధించిన షేక్ సాజిదా, కుటుంబ సభ్యులను అభినందిస్తున్న ఎంఈవోలు, ఉపాధ్యాయులు

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: పదో తరగతి ఫలితాల్లో ప్రభుత్వ బడులు సత్తా చాటాయి. తెనాలి పురపాలక బాలికోన్నత పాఠశాల విద్యార్థిని షేక్.సాజిదా 590 మార్కులు సాధించింది. 580కు పైగా మార్కులను పెద్ద సంఖ్యలో విద్యార్థులు కైవసం చేసుకున్నారు. ఖాజీపేట జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల విద్యార్థులు 91 శాతం ఉత్తీర్ణులయ్యారు. మంచి మార్కులు సాధించిన విద్యార్థులను మండల విద్యాశాఖాధికారులు లక్ష్మీనారాయణ, జయంతిబాబు, ఉపాధ్యాయులు అభినందించారు.

తెనాలి(కొత్తపేట), న్యూస్‌టుడే: పట్టణ పరిధిలోని గిరిజన సంక్షేమ బాలుర, బాలికల గురుకులాల్లోని విద్యార్థులు పది ఫలితాల్లో సత్తా చాటారు. బాలికల గురుకులం నుంచి 19 మంది బాలికలు పరీక్షలు రాయగా..17 మంది ఉత్తీర్ణులయ్యారు. వీరిలో ఎన్.ధనలక్ష్మి 581, ఈ.స్వాతి 528, డి.హారిక 504 మార్కులు సాధించారు. బాలుర గురుకులంలో ఆరుగురు పరీక్షలు రాయగా..నలుగురు ఉత్తీర్ణులయ్యారు.

ఉత్తమ ఫలితాలు సాధించిన ఆదర్శ్ విద్యార్థులు



విద్యార్థులను అభినందిస్తున్న నిర్వాహకులు, ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు

తెనాలి టౌన్: పదో తరగతిలో తమ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారని తెనాలి చెంచుపేటలోని ఆదర్శ్ ఉన్నత పాఠశాల వ్యవస్థాపక డైరెక్టర్ నియతి, డైరెక్టర్ హరీంద్రవరుణ్, ప్రిన్సిపల్ బ్రహ్మానందం గురువారం తెలిపారు. సాయి త్రిపుర 589, వీరేంద్రనాథ్ 588 మార్కులు సాధించారని, పలువురు విద్యార్థులకు 580కి పైగా మార్కులు వచ్చాయని వివరించారు. పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను అభినందించారు.

నవోదయ విద్యార్థులకు అభినందనలు

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: పదో తరగతి ఫలితాల్లో తమ విద్యార్థులు అత్యుత్తమ మార్కులు సాధించారని తెనాలి గంగానమ్మపేటలోని శ్రీనవోదయ విద్యానికేతన్ ఉన్నత పాఠశాల డైరెక్టర్ చదలవాడ బుచ్చయ్యచౌదరి, ప్రిన్సిపల్ జె.మురళీకృష్ణ గురువారం తెలిపారు. ధన్య 582, సుశాంతిక 581 మార్కులు సాధించారన్నారు. పలువురు విద్యార్థులకు 570కి పైగా మార్కులు వచ్చాయన్నారు. విద్యార్థులు ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణులయ్యారని వివరించారు. పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో మంచి మార్కులు సాధించిన విద్యార్థులను అభినందించారు.

ఎన్‌సీసీ క్యాడెట్లకు ఫైరింగ్ శిక్షణ

పెదకాకాని, న్యూస్‌టుడే: నంబూరు వీవీఐటీయూలో గురువారం ఎన్‌సీసీ క్యాడెట్లకు ఫైరింగ్ శిక్షణ ఇచ్చామని లెఫ్టినెంట్ కల్నల్ ఎస్కే సుదర్శన్ తెలిపారు. గుంటూరు 10(ఏ) గర్ల్స్ బెటాలియన్‌కు చెందిన 287 మంది క్యాడెట్లు ఇందులో పాల్గొన్నారు. క్యాడెట్లలో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, ఆయుధాల వినియోగ నైపుణ్యాలను పెంపొందించేందుకు ఈ శిక్షణ దోహదపడుతుందని ఆయన తెలిపారు.

నాదెండ్ల భాస్కరరావుకు నివాళి

నివాళి అర్పిస్తున్న డాక్టర్ వాసిరెడ్డి నాగేశ్వరప్రసాద్, కుటుంబ సభ్యులు

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: తెనాలికి చెందిన ప్రముఖ హోమియో వైద్యులు డాక్టర్ వాసిరెడ్డి నాగేశ్వరప్రసాద్ గురువారం హైదరాబాద్‌లో మంత్రి నాదెండ్ల మనోహర్‌ను కలిశారు. మాజీ ముఖ్యమంత్రి నాదెండ్ల భాస్కరరావు చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఆయనతో తమకున్న అనుబంధాన్ని నెమరు వేసుకున్నారు.

భాజపా నాయకుల ఆధ్వర్యంలో..

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: తెనాలి భాజపా కార్యాలయంలో గురువారం నాదెండ్ల భాస్కరరావు చిత్రపటానికి నాయకులు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. కరారి వాసుదేవనాయుడు, దేవరాజ్, కడియాల నందకిషోర్, సందీప్‌రాజు, రఘు, యోగానంద కిషోర్, పూర్ణచంద్రరావు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

కనుల పండువగా కల్యాణం

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: బుర్రిపాలెం గ్రామంలోని శ్రీలక్ష్మీ నృసింహ స్వామి వారి దేవస్థానంలో బ్రహ్మోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. గురువారం సాయంత్రం స్వామి వారి తిరు కల్యాణం కనుల పండువగా జరిగింది. పెద్ద సంఖ్యలో భక్తులు హాజరయ్యారు. కార్యక్రమాన్ని వ్యవస్థాపక ధర్మకర్త నర్రావుల వెంకటేశ్వరరావు పర్యవేక్షించారు.

సిబ్బంది వ్యవహార శైలిపై విచారణ

- తెనాలి నుంచి వీఆర్‌కు ఇద్దరు పోలీసులు

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: పోలీసుల వ్యవహార శైలి, తీరుపై జిల్లా ఎస్పీ వకుల్‌జిందాల్ ఆదేశాల మేరకు ప్రతి పోలీస్‌స్టేషన్ పరిధిలోని సిబ్బంది తీరును అధికారులు నిశితంగా పరిశీలిస్తున్నారు. సంవత్సరాలుగా ఆయా స్టేషన్లలో పాతుకుపోయిన వారు, పైరవీ ఆరోపణలు ఎదుర్కొంటున్న వారు, ఇతర వ్యవహారాలతో సంబంధాలు ఉన్న వారి గురించి వివరాలు సేకరిస్తున్నారు. ఈ క్రమంలోనే తెనాలిలో రోజుల వ్యవధిలో ఇద్దరు పోలీసులు వీఆర్‌కు వెళ్లారు. వారిలో ఒక కానిస్టేబుల్ అధికారులకు సమాచారం ఇవ్వకుండా గైర్హాజరు కావడం, విధుల నిర్వహణలో నిర్లక్ష్యం చూపించడం వల్ల చర్యలు తీసుకున్నారు. మహిళతో అసభ్య ప్రవర్తన నేపథ్యంలో మరో హెడ్ కానిస్టేబుల్‌ను వీఆర్‌కు పిలిచారు. గతంలో విధులు నిర్వర్తించిన స్టేషన్లలోనూ ఇదే తరహా అంశాలు ఉన్నట్లు భావిస్తున్న క్రమంలో అతనిపై విచారణకు సన్నాహాలు చేస్తున్నారు. ఈ మేరకు స్థానిక అధికారుల నుంచి జిల్లా అధికారులకు నివేదిక అందినట్లు తెలుస్తోంది.

రూ.9.16 కోట్ల ఆస్తిపన్ను వసూలు

తెనాలి (కొత్తపేట), న్యూస్‌టుడే: 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ముందస్తుగా ఆస్తిపన్ను చెల్లించిన వారికి ప్రభుత్వం ఐదు శాతం రాయితీని ప్రకటించిన విషయం తెలిసిందే. ఏప్రిల్ 30వ తేదీలోపు చెల్లించిన వారికే ఇది వర్తిస్తుందని పేర్కొంది. దీనికి తెనాలి పరిధిలోని ఆస్తిపన్ను చెల్లింపుదారుల నుంచి అనూహ్య స్పందన లభించింది. రాయితీ ప్రకటించినప్పటి నుంచి ఏప్రిల్ 30 రాత్రి 9.30 గంటల వరకు రూ.9.16 కోట్ల ఆస్తి పన్ను వసూలైందని కమిషనర్ జె.రామఅప్పలనాయుడు, ఆర్వో రామ్‌ప్రసాద్ పేర్కొన్నారు. మొత్తం ఆస్తి పన్ను డిమాండ్ రూ.25 కోట్లని పేర్కొన్నారు. గత ఆర్థిక సంవత్సరం కంటే రూ.2 కోట్లు అధికంగా వసూలైందని తెలిపారు. అందరూ సమన్వయంతో కలిసి పనిచేయడంతో అత్యధికంగా ఆస్తిపన్ను వసూలు అయిందన్నారు.

చిరస్మరణీయులు శ్రీశ్రీ

తెనాలి(కొత్తపేట), న్యూస్‌టుడే: అభ్యుదయ మహాకవి శ్రీశ్రీ చిరస్మరణీయులని రచయిత ఆళ్ల నాగేశ్వరరావు పేర్కొన్నారు. గురువారం కొత్తపేట మహిళా బాలల గ్రంథాలయంలో నిర్వహించిన శ్రీశ్రీ జయంతి కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటం వద్ద నివాళులర్పించారు. కార్యక్రమంలో స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వాహకుడు తస్నీరు శివశంకర్, గ్రంథపాలకురాలు కడియాల సుజాత, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

శ్రీశ్రీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాగేశ్వరరావు తదితరులు

పాత్రికేయుల రక్షణకు చట్టం చేయాలి



దీక్షలో గాంధీ నాగరాజన్

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: జర్నలిస్టుల రక్షణకు చట్టం చేయాలని డిమాండ్ చేస్తూ గాంధేయవాది గాంధీ నాగరాజన్ గురువారం ఉపవాస సత్యాగ్రహ నిరాహార దీక్ష చేశారు. ఇటీవల జర్నలిస్టు హత్యకు గురికావడంపై నిరసన తెలిపారు.

మిత్రమండలి సేవలు అభినందనీయం

మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ లక్ష్మణరావు

కొల్లిపర, న్యూస్‌టుడే: వేసవి శిక్షణ తరగతులు విద్యార్థుల మానసిక వికాసానికి దోహదపడతాయని మాజీ ఎమ్మెల్సీ, జనవిజ్ఞానవేదిక రాష్ట్ర అధ్యక్షులు లక్ష్మణరావు అన్నారు. కొల్లిపర మిత్రమండలి నేతృత్వంలో కొల్లిపరలో జరుగుతున్న శిక్షణ తరగతుల్లో గురువారం ఆయన మాట్లాడారు. సైన్సు, గణితం, క్రీడలు, చిత్రలేఖనం, మ్యాజిక్ తదితర అంశాల్లో విద్యార్థులకు ట్రైనింగ్ ఇవ్వడం నిజంగా అభినందనీయమన్నారు. విద్యార్థులకు క్విజ్ పోటీ నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. విశ్రాంత ఎంఈవో ఎ.బసవకుటుంబరెడ్డి, శివనాగిరెడ్డి, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు ఈదా సాంబిరెడ్డి, బొంతు పోతిరెడ్డి తదితరులు కార్యక్రమానికి హాజరయ్యారు.

మొక్కజొన్న పంట దగ్ధం

కొల్లిపర: విద్యుత్తు షార్టుసర్క్యూట్ కారణంగా వల్లభాపురం గ్రామంలో ఆరెకరాల మొక్కజొన్న పంట గురువారం మంటలకు ఆహుతైందని రైతులు కొల్లిపర రమేష్, డి.రోశయ్య, దేవరపల్లిబాబూరావు, లంకిరెడ్డిశ్రీనివాసరెడ్డి వాపోయారు. రూ.మూడు లక్షల మేర నష్టం వాటిల్లిందన్నారు.

Indian Bank — తెనాలి బ్రాంచి
బలిజేపల్లివారి వీధి, మారిస్‌పేట, తెనాలి - 522202, గుంటూరు జిల్లా. ఫోన్: 9912223806, ఇ-మెయిల్ : tenali@indianbank.co.in

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన
"APPENDIX - IV-A" [See proviso to rule 6(2) / 8(6)]

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 యొక్క సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6)/6(2) తో చదువుకునే నిబంధన క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకపు ప్రకటన. ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)ల చేత సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన ఇండియన్ బ్యాంక్, తెనాలి బ్రాంచికి తనఖా/ఛార్జ్‌గా వుంచిన దిగువ పేర్కొన్న స్థిరాస్తులను, బకాయిసొమ్ము ది.29-04-2026 తేదీ నాటికి రూ.1,67,56,528/- (అక్షరాల ఒక్క కోటి అరవైఏడు లక్షల యాభైఆరు వేల ఐదు వందల ఇరవై ఎనిమిది రూపాయలు మాత్రమే) మరియు ది.30-04-2026 నుండి తదుపరి జమకాని వడ్డీ, కాస్ట్స్, ఇతర ఛార్జీలు, ఖర్చులు మొ॥ వసూలు నిమిత్తం ఇండియన్ బ్యాంక్, తెనాలి బ్రాంచి యొక్క అధీకృత అధికారి దిగువ పేర్కొన్న ఆస్తిని స్వాధీనం చేసుకున్నారు. మరియు సదరు ఆస్తిని ది.05-06-2026 తేదీన "ఎక్కడ ఉన్నది అలాగే" "అక్కడ ఏమి ఉన్నదో అది" మరియు "ఉన్నది ఉన్నట్లుగా" పద్ధతిపై సెక్యూర్డ్ క్రెడిటార్‌చే విక్రయించబడునని 1) మెస్సర్స్ రవీంద్ర ఇంజినీరింగ్ మరియు సాల్వెంట్స్(ఋణగ్రహీత), యజమాని: సంకా రవీంద్ర ప్రసాద్, డి.నెం.14-5-5, శ్రీ మహాలక్ష్మి నిలయం, గోవిందరాజులవారి వీధి, తెనాలి, గుంటూరు-522202, ఆంధ్రప్రదేశ్, 2) శ్రీ సంకా రవీంద్ర ప్రసాద్ (సంస్థ యొక్క యజమాని), తండ్రి: ఆంజనేయులు, డి.నెం.14-5-5, మారిస్‌పేట, గోవిందరాజులవారి వీధి, తెనాలి, గుంటూరు-522202, ఆంధ్రప్రదేశ్, 3) శ్రీమతి సంకా హిమబిందు (హామీదారురాలు), భర్త: శ్రీ సంకా శ్రీనివాస్, డి.నెం.14-5-5, మారిస్‌పేట, గోవిందరాజులవారి వీధి, తెనాలి, గుంటూరు-522202, ఆంధ్రప్రదేశ్, 4) శ్రీమతి సంకా బిందు మాధవి (హామీదారురాలు), భర్త: శ్రీ సంకా రవీంద్ర ప్రసాద్, డి.నెం.14-5-5, మారిస్‌పేట, గోవిందరాజులవారి వీధి, తెనాలి, గుంటూరు-522202, ఆంధ్రప్రదేశ్ మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయడమైనది. ఇ- వేలం విధానం ద్వారా విక్రయించబడానికి ఉద్దేశించిన ఆస్తి యొక్క నిర్దిష్ట వివరములు దిగువ పేర్కొనబడినవి.

స్థిరాస్తుల వివరములు

ఆస్తి నెం.1 : ఐటమ్ నెం.1 : (దస్తావేజు నెం.4282/2001 ప్రకారం) గుంటూరు జిల్లా, తెనాలి రిజిస్ట్రేషన్ జిల్లా, తెనాలి సబ్ డిస్ట్రిక్ట్, తెనాలి టౌన్, 2వ వార్డు,12వ బ్లాక్, టి.యస్.నెం.333 నందు ఎ.0.26 సెంట్లు, టి.యస్.నెం.334 నందు ఎ.0.11 సెంట్ల విస్తీర్ణమునకు సంబంధించిన యావదాస్తి. దీనికి హద్దులు : తూర్పు: బలిజేపల్లివారి వీధి అను పేరుగల మునిసిపల్ బజారు 14-3 అ॥, దక్షిణం: షేక్ మీరావలి యొక్క ఆస్తి 96-00 అ॥, పడమర: రైల్వే యొక్క ఆస్తి 10-00 అ॥, ఉత్తరం: దేవతి హిమబిందు ఆస్తి యొక్క హద్దు (2వ ఐటమ్) 98-06 అ॥.
ఐటమ్ నెం.2 : (దస్తావేజు నెం.4283/2001 ప్రకారం) గుంటూరు జిల్లా, తెనాలి రిజిస్ట్రేషన్ జిల్లా, తెనాలి సబ్ డిస్ట్రిక్ట్, తెనాలి టౌన్, 2వ వార్డు,12వ బ్లాక్, టి.యస్.నెం.333 నందు ఎ.0.26 సెంట్లు, టి.యస్.నెం.334 నందు ఎ.0.11 సెంట్ల విస్తీర్ణమునకు సంబంధించిన యావదాస్తి. దీనికి హద్దులు : తూర్పు: బలిజేపల్లివారి వీధి అను పేరుగల మునిసిపల్ బజారు 14-9 అ॥, దక్షిణం: 1వ ఐటమ్ 98-06 అ॥, పడమర: రైల్వే యొక్క ఆస్తి 10-00 అ॥, ఉత్తరం: నల్లా రామారావు యొక్క ఆస్తి 101-00 అ॥. సమీప డోరు నెం.14-4-87 నందు ఈ నాలుగు హద్దుల మధ్యగల 137.00 చ॥గజాలు లేదా 115.00 చ॥మీ॥ల విస్తీర్ణముగల భూస్థలము అన్ని అనుభవ హక్కులతో సహా.
ఆస్తి నెం.2 :(దస్తావేజు నెం.1212/2018 ప్రకారం) షెడ్యూలు-ఎ : గుంటూరు జిల్లా, తెనాలి రిజిస్ట్రేషన్ జిల్లా, తెనాలి సబ్ డిస్ట్రిక్ట్, తెనాలి టౌన్, 2వ వార్డు, 14వ బ్లాక్, టి.యస్.నెం.418, 419, డోరు నెంబర్లు : 14-26-4, 14-26-6 నందు గల ఆస్తి. దీనికి హద్దులు : తూర్పు: బొమ్మసాని వారి యొక్క మునిసిపల్ బజారు ఆస్తి, దక్షిణం: గోదవర్తి వర్రివెంకట పాండురంగారావు మరియు ఇతరుల యొక్క ఆస్తి, పడమర: సంకా రవీంద్ర ప్రసాద్ యొక్క ఆస్తి మరియు చిట్టా సుబ్బయ్య యొక్క ఆస్తి, ఉత్తరం: ముక్కవల్లి లక్ష్మీ నరసమ్మ మరియు ఇతరుల ఆస్తి. ఈ హద్దుల మధ్యగల మొత్తం 766.32 చ॥గజాల విస్తీర్ణములో అవిభాజ్య భాగమైన 60 చ॥గజాల విస్తీర్ణము గల భూమి లేదా 37.62 చ॥మీ॥లకు సమానమైన విస్తీర్ణముగల స్థలము.
షెడ్యూలు-బి : గుంటూరు జిల్లా, తెనాలి రిజిస్ట్రేషన్ జిల్లా, తెనాలి సబ్ డిస్ట్రిక్ట్, తెనాలి టౌన్, 2వ వార్డు, 14వ బ్లాక్, టి.యస్.నెం.418, 419, డోరు నెంబర్లు : 14-26-4, 14-26-6 నందు గల ఆస్తి పైన తెలిపిన వాటిలోని మహాలక్ష్మి అరేడ్ అపార్ట్‌మెంట్, 4వ అంతస్తు లోని ఫ్లాట్ నెం.యఫ్‌యఫ్1 కు సంబంధించిన యావదాస్తి. దీనికి హద్దులు : తూర్పు: మెట్ల మార్గం మరియు ఉమ్మడి వరండా, దక్షిణం: శూన్యాకాశము, పడమర: శూన్యాకాశము, ఉత్తరం: శూన్యాకాశము. ఈ హద్దుల మధ్యగల ప్లింత్ ఏరియా 960 చ॥అ॥ల విస్తీర్ణము ప్లస్ 100 చ॥అ॥ల ఉమ్మడి ఏరియా, 100 చ॥అ॥లు (స్టిల్ట్ ఫ్లోర్) కార్ పార్కింగ్ ఏరియా అందులోని అన్ని అనుభవపు హక్కులతో సహా ఆస్తి.

ఆస్తిపై ఏనేకంబరెన్స్	బ్యాంక్‌కు తెలిసినంత వరకు ఏమీ లేవు
రిజర్వు ధర	ఆస్తి నెం.1: రూ.1,68,30,000/- ఆస్తి నెం.2: రూ.38,25,000/-
ధరావత్తు సొమ్ము	ఆస్తి నెం.1: రూ.16,83,000/- ఆస్తి నెం.2: రూ.3,82,500/-
బిడ్ పెంపుదల మొత్తం	రూ.10,000/-
ఇ-వేలం యొక్క తేదీ మరియు సమయం	తేది: 05-06-2026 ఉ॥10.00 గం॥ల నుండి సా॥04.00 గం॥ల వరకు
ఆస్తి ఐడి నెం.	ఆస్తి నెం.1: IDIB6695987397A ఆస్తి నెం.2: IDIB6695987397B

బిడ్డర్లు ఆన్‌లైన్ బిడ్‌లో పాల్గొనడానికి మా ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ PSB Alliance ప్రైవేట్ లిమిటెడ్ వెబ్‌సైట్ (https://baanknet.com) ను సందర్శించాలని సూచించడమైనది. సాంకేతిక సహాయం కోసం దయచేసి PSB Alliance ప్రైవేట్ లిమిటెడ్ హెల్ప్‌డెస్క్ నెంబర్ 8291220220కు మరియు సర్వీస్ ప్రొవైడర్ హెల్ప్‌డెస్క్‌లో లభించే ఇతర హెల్ప్‌లైన్ నెంబర్లకు కాల్ చేయండి PSB Alliance ప్రైవేట్ లిమిటెడ్‌తో రిజిస్ట్రేషన్ స్థితి కోసం దయచేసి support.baanknet@psballiance.com ను మరియు ఇయండి స్థితి కోసం support.baanknet@psballiance.com ను సంప్రదించండి.
ఆస్తి వివరాలు మరియు ఆస్తి ఛాయాచిత్రం కోసం మరియు వేలం యొక్క నిబంధనలు మరియు షరతుల కోసం దయచేసి https://baanknet.com ను సంప్రదించండి. ఈ పోర్టల్‌కు సంబంధించిన స్పష్టీకరణల కోసం, దయచేసి హెల్ప్‌లైన్ నెంబర్: 8291220220 ను సంప్రదించండి. https://baanknet.com వెబ్‌సైట్‌లో ఆస్తి కోసం పైన పేర్కొన్న ఆస్తి ఐడి ఉపయోగించి బిడ్డర్లు శోధించవలసినదిగా సలహా ఇవ్వడమైనది.
గమనిక: ఆస్తిని రిజిస్ట్రేషన్ చేసుకొనుటకు వర్తించే స్టాంప్ డ్యూటీ, ఐదిలీ ఛార్జీలు, ఫీజు వగైరాలు మరియు చట్టబద్ధమైన/ చట్టబద్ధం కాని బకాయిలు, పన్నులు, రేట్లు, ఎసెస్‌మెంట్ ఛార్జీలు, ఫీజులు వగైరాలు కొనుగోలుదారే భరించవలెను.
స్థలం: తెనాలి, తేది:30-04-2026 సం/- అధీకృత అధికారి, ఇండియన్ బ్యాంక్, తెనాలి బ్రాంచి, గుంటూరు జిల్లా.

SHRIRAM Finance — శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్
రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032. Website:https://www.shriramfinance.in/auction
జోనల్ ఆఫీస్: శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, డి.నెం:- 29-37-141, 2వ అంతస్తు, రామమందిరం సమీపంలో, ఏలూరు రోడ్డు, విజయవాడ-520002 మరియు బ్రాంచి ఆఫీస్: విజయవాడ-2.

శ్రీమతి వడ్లపూడి గ్లోరీ మంజు గారికి చెందిన స్థిరాస్తుల వేలం అమ్మకపు నోటీసు

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ లోని రూల్ 9(1) ప్రకారం స్థిరాస్తుల విక్రయం కొరకు జారీ చేయబడిన ఇ-వేలం అమ్మకపు నోటీసు. ఈ నోటీసు ద్వారా ఋణగ్రహీతలు/ హామీదార్లు/ తనఖాదారులు/ కో-అప్లికెంట్లు / సహ-ఋణగ్రహీతలకు సమాచారం అందించడమైనది.
సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యంగా ఋణగ్రహీత/సహ-ఋణగ్రహీత/హామీదారు మరియు తనఖాదారులకు తెలియజేయునది ఏమనగా సెక్యూర్డ్ క్రెడిటర్ వద్ద తాకట్టు/ఛార్జ్ చేయబడిన ఈ క్రింద వివరించిన స్థిరాస్తులు, "ఎక్కడ ఏది ఎలా ఉన్నది అది", "ఎలా ఉన్నది అలానే" మరియు "అక్కడ ఏమి ఉన్నదో అ ప్రాతిపదికన" అనే పద్ధతిలో ది. 22.05.2026 తేదీన ఉదయం 11.00 నుండి మధ్యాహ్నం 01.00 గంటల వరకు విక్రయించబడతాయి. శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, సెక్యూర్డ్ క్రెడిటర్ యొక్క మిగతా బకాయిని రాబట్టుకొనుటకు ది. 27.01.2023 నాటికి రూ. 75,53,628/- (అక్షరాలా డెబ్బై ఐదు లక్షల యాభై మూడు వేల ఆరు వందల ఇరవై ఎనిమిది రూపాయలు మాత్రమే) మరియు తదుపరి వడ్డీ, ఖర్చులు మరియు ఇతర రుసుముల వసూలు కోసం ఈ విక్రయం జరుగుతోంది. దీనికి సంబంధించి SARFAESI చట్టంలోని సెక్షన్ 13(2) కింద డిమాండ్ నోటీసు జారీ చేయబడినది. క్రింద పేర్కొన్న ఋణగ్రహీత/హామీదారులు
అగ్రిమెంట్ నెం. VIJA2TF1511240002
ఋణగ్రహీత/హామీదారు(ల) పేర్లు మరియు చిరునామా: 1. విజయ్ కుమార్ వడ్లపూడి, తండ్రి: శంకరరావు, డి.నెం: 50-8-12, అయ్యప్ప నగర్, గంగిరెద్దులదిబ్బ, విజయవాడ, ఎన్.టి.ఆర్. జిల్లా-520004. 2. వడ్లపూడి గ్లోరీ మంజు, భర్త విజయ్ కుమార్, డి.నెం: 50-8-12, అయ్యప్పనగర్, గంగిరెద్దులదిబ్బ, విజయవాడ, కృష్ణా జిల్లా-520004. 3. నాగిడి రఘునాథ్, తండ్రి: పాండు, డి.నెం: 21-13-21, నేతాజీ స్ట్రీట్, మధుర నగర్, సత్యనారాయణపురం, విజయవాడ, కృష్ణా జిల్లా-520011.
స్థిరాస్తి వివరాలు: (శ్రీమతి వడ్లపూడి గ్లోరీ మంజు గారికి చెందిన ఆస్తి): గుంటూరు జిల్లా, తెనాలి రిజిస్ట్రేషన్ జిల్లా, తెనాలి (పశ్చిమ) సబ్ జిల్లా, అంగలకుదురు గ్రామ పంచాయతీ ఏరియా, అంగలకుదురు గ్రామం, డి.నెం.283 లోని ఎకరా 2.32 సెంట్ల భూమిలో, ఇంటి స్థలాలుగా విభజించబడిన ఎకరా 1.16 సెంట్ల భూమి నుండి డోర్ నెం. 3-2 కి సమీపంలో గల ప్లాట్ నెంబర్ 18 కలిగిన 228.66 చదరపు గజాలు లేదా 191.18 చదరపు మీటర్ల ఖాళీ ఇంటి స్థలం. హద్దులు: తూర్పు: 20 అడుగుల వెడల్పు రోడ్డు - 42.0 అడుగులు, దక్షిణం: ప్లాట్ నెంబర్ 19 లోని స్థలం - 49.0 అడుగులు, పడమర: ప్లాట్ నెంబర్ 13 లోని స్థలం - 42.0 అడుగులు, ఉత్తరం: 24 అడుగుల వెడల్పు రోడ్డు - 49.0 అడుగులు. పైన పేర్కొన్న హద్దుల మధ్య గల 228.66 చదరపు గజాలు లేదా 191.18 చదరపు మీటర్ల ఖాళీ ఇంటి స్థలం ప్లాట్ నెంబర్ 18 మాత్రమే. (ఈ ఆస్తి ఎస్.ఆర్.ఓ తెనాలి (పశ్చిమ) యొక్క డాక్యుమెంట్ నెం.1231/2014 కు సంబంధించింది) తెలిసిన ఇతర భారములు: ఏమీ లేవు.

అగ్రిమెంట్ నెం.	ఆస్తి యొక్క రిజర్వు ధర	ఇ.ఎం.డి మొత్తం	ఇ.ఎం.డి చెల్లించు విధానం	బిడ్ పెంపుదల మొత్తం	వేలం తేది	ఇ.ఎం.డి చెల్లించు తేది	ఆస్తి తనిఖీ చేయు తేది
VIJA2TF1511240002	రూ. 25,42,752/- (అక్షరాలా ఇరవై ఐదు లక్షల నలభై రెండు వేల ఏడు వందల యాభై రెండు రూపాయలు మాత్రమే)	రూ. 2,54,275/- (అక్షరాలా రెండు లక్షల యాభై నాలుగు వేల రెండు వందల డెబ్బై ఐదు రూపాయలు మాత్రమే)	శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ పేరిట డిడి రూపంలో చెల్లించగలరు.	రూ. 25,000/-	22.05.2026	21.05.2026	20.05.2026

ఆసక్తిగల బిడ్డర్లకు లాగిన్ ఐడి & పాస్‌వర్డ్ రూపొందించడంలో, డేటాను అప్‌లోడ్ చేయడంలో, బిడ్‌ను సమర్పించడంలో, ఈ-బిడ్డింగ్ ప్రక్రియపై శిక్షణ మొ॥ వాటి కొరకు సంప్రదించండి.మెస్సర్స్ శ్రీరామ్ ఆటోమాల్ ఇండియా లిమిటెడ్, సంప్రదించాల్సిన వ్యక్తి శ్రీ గౌరవ్ సంబూదిరి, మొబైల్ నెం. 9833922941, శ్రీ గౌరవ్ సంబూదిరి <gaurav.n@samil.in> మరియు ఆస్తికి సంబంధించిన వివరముల కొరకు ఆఫీస్ పని వేళలలో శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, అధీకృత అధికారి, శ్రీ లక్ష్మీ నారాయణ చికాల, మొబైల్ నెం. 8367466865, ఓ.సి.హెచ్. శ్రీనివాస రావు, సెల్ నెం. 9989338862 నందు సంప్రదించగలరు.
మరే ఇతర వివరాలు ఉన్నచో ఏ కారణం చూపకనే తిరస్కరించు హక్కు అధీకృత అధికారికి కలదు. ఆన్‌లైన్ వేలం మా వేలం ఏజెన్సీ "శ్రీరామ్ ఆటో మాల్ ఇండియా లిమిటెడ్" యొక్క వెబ్‌సైట్ https://eauctions.Samil.in/home పై నిర్వహించబడును. టెండరు ఫారాలు / బిడ్ ఫారం పొందు / టెండరు తెరుచు మరియు వేలం జరుగు ప్రదేశం కొరకు వెబ్‌సైట్ (https://eauctions.Samil.in/home) ను చూడండి. అమ్మకం యొక్క నియమ నిబంధనల వివరాలపై "శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వెబ్‌సైట్‌లో ఇవ్వబడిన లింక్ https://www.shriramfinance.in/auction ను చూడండి.
గమనిక : "ఇందుమూలముగా తెలియజేయునదేమనగా 'శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్' ఎన్‌సిఎల్‌టి, చెన్నై వారి ఉత్తర్వుల ప్రకారం 'శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్'లో విలీనమైనది. తర్వాత 30-11-2022 తేదీనాటి పేరు మార్పునుసరించి ఇన్‌కార్పొరేషన్ సర్టిఫికేట్ ద్వారా 30-11-2022 నుండి వర్తింపుతో "శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్" యొక్క పేరు "శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్" గా మార్పుబడినది.
ప్రదేశం: విజయవాడ, తేది: 30.04.2026 సం/- (అధీకృత అధికారి)